www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 9 జనవరి 2024
5
వైఎస్ఆర్



యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజాకు నోటీసు

కడప అర్బన్ : యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజాకు పోలీసులు నోటీసు అందజేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనె 9, 10వ తేదీల్లో 36 గంటల ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం రాత్రి వన్‌టౌన్, తాలుకా ఎస్ఐలు సిబ్బంది యుటిఎఫ్ కార్యాలానికి వెళ్లి నోటీసులు అందజేశారు. 30 పోలీస్ యాక్ట్ ఉందని, చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి లేదని నోటీసు అందజేశారు.



లక్ష్మిరాజాకు నోటీసు అందజేస్తున్న ఎస్ఐలు

నల్ల బెలూన్లతో నిరసన

- చేతులకు సంకెళ్లు ధరించి ఆందోళన
- ఎస్మా జిఒ ప్రతులు దహనం
- 28వ రోజు కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

దువ్వూరులో 28వ అంకె ఆకారంలో అంగన్వాడీలు





బద్వేలు : నల్లబెలూన్‌తో మానవహారంగా ఏర్పడి నిరసన తెల్పుతున్న అంగన్వాడీలు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేశారు. చేతులకు సంకెళ్లు ధరించి, నల్ల బెలూన్లతో వినూత్నంగా నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

వేంపల్లె : అంగన్వాడీలపై నిర్బంధిస్తున్న సమ్మె సోమవారం 28వ రోజుకు చేరుకుంది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను నిర్వీర్యం చేసేందుకు తీసుకొచ్చిన ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు. సిఎం జగన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్మా ప్రయోగించినా తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపేది లేదని చెప్పారు. కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల మండలాల్లోని అంగన్వాడీలు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు దిగినా తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **మైదుకూరు :** అంగన్వాడీల న్యాయమైన హక్కులను పరిష్కరించాలని 28 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం స్థానిక సిడిపిఒ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిపిఎం మండల నాయకుడు షరీఫ్, సిఐటియు, ఎఐఎఫ్‌డబ్ల్యు, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** పట్టణంలోని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 28 రోజుకు చేరుకుంది చేతులకు సంకెళ్లతో వినూత్న రీతిలో పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో భాగ్యమ్మ సిఐటియు నాయకులు దాసరి విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుష్పరాజు, సిపిఐ ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, జ్యోతి, నరసమ్మ, దస్తగిరమ్మ పాల్గొన్నారు. **మైదుకూరు :** స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 28వ రోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎస్మా చట్టం ప్రయోగించి జీవో నెంబర్ రెండు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిఒ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి జి.శివకుమార్, యూనియన్ నాయకులు ధనలక్ష్మి, చెన్నమ్మ, రిజ్వాన, అనూరాధ, శ్యామల, సాయి లక్ష్మి, రామ తులసి లత, రాధా, రమాదేవి , లక్ష్మి సిఐటియు నాయకులు థామస్ పాల్గొన్నారు. **చాపాడు :** 28రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు సుజాత అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ లు పాల్గొన్నారు. **దువ్వూరు :** సమ్మె రోజు కు చేరిన సందర్భంగా 28 సంఖ్యగా ఏర్పడి సిఎం డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపిన అంగన్వాడీలు సిబ్బంది నినాదాలు చేశారు. ఎస్మా..చట్టాన్నీ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. **పోరుమామిళ్ల :** ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ఎస్మా చట్టం ఉపసంహరించుకోవాలని అంగన్వాడీలు తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు నల్ల బెలూన్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో మానవహారంచేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిన్నయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరీ, వినోద, పోరుమామిళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ, అంజనాదేవి, విజయ, లక్ష్మీదేవి ,రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు 200 మంది పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 28వ రోజు సోమవారం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎస్మా చట్టం జీవో 2 ను రద్దు చేయాలని నల్ల బెలూన్‌లతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో శాహిల్, కదిరయ్య, యూనియన్ సిఐటియు నాయకులు రాజగోపాల్ గౌరవాధ్యక్షులు సుభాషిని, నాయకురాలు జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ, కృష్ణవేణి, ప్రవీణ పాల్గొన్నారు. **కడప అర్బన్ :** కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కడప అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి అంజనీ దేవి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి రామ మోహన్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు అంగన్వాడీలు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : చేతులకు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

అందరికీ సమన్యాయం చేసింది వైసిపినే

- డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - బద్వేలు

కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకూ, అందరికీ సమన్యాయం చేసింది వైసిపినే అని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా సోమవారం పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో సామాజిక సాధికార బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార వైసిపి పార్టీ చేసినంత సామాజిక న్యాయం మరి ఏ రాష్ట్రంలో చేయలేదని అన్నారు. రాష్ట్రంలో 27 మంత్రులలో 17 మంత్రులు బలహీన వర్గాల చెందిన వారే ఉన్నారని పేర్కొన్నారు. మన జగన్ మోహన్ రెడ్డి చేసినంత సామాజిక న్యాయం ఏ ముఖ్యమంత్రి చేయలేదని, మీ కుటుంబంలో ఏదైనా మంచి జరిగి ఉంటే మా పార్టీకి ఓటు వేయమని అడిగిన ఏకైక దమ్మున్న వ్యక్తి అని పేర్కొన్నారు. అన్ని పేద బలహీన వర్గాల వారికి ఉన్నత విద్యతోపాటు ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారని చెప్పారు. వెనుకబడిన బద్వేల్ నియోజకవర్గానికి తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా వందల కోట్లతో బ్రహ్మం సాగర్ నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చేశారన్నారు. రాబోవు ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గ వైసిపి ఎస్‌సి అభ్యర్థి డాక్టర్ సుధా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, నెల్లూరు మేయర్ స్రవంతి, బద్వేల్ ఎమ్మెల్యే సుధా, సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అల్లా బకాష్, జడ్‌పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు, సర్పంచులు, వార్డ్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రభుత్వాన్ని సాగనంపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్
14వ రోజు కొనసాగిన సమ్మె



మున్సిపల్‌కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ కార్మికులు 14 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వాన్ని సాగనంపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పిలుపునిచ్చారు. సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షత కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేల్, కడప కార్పొరేషన్ నుంచి వందలాది మంది కార్మికులు కలెక్టరేట్ వద్ద చేరుకుని తమ నిరసనను తెలియజేశారన్నారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ.34వేలు ఇచ్చిన తక్కువేనని చెప్పారు. ఇప్పుడు కనీస వేతనం రూ.26వేలు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. మంత్రివర్గం చర్చలకు పిలిపించి కాలయాపన చేస్తూ ప్రజలను, కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని పేర్కొన్నారు. ప్రయివేట్ కార్మికులనే నియమించి వేల కోట్ల రూపాయలు ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీల్లో పనిచేసే శానిటేషన్, ఇంజినీరింగ్ , ఆఫీస్ స్టాఫ్ హార్టికల్చెరు, లైటింగ్, డ్రైవర్స్, వాటర్, లోడర్స్, కరోనా వర్కర్లు, డైలీ వేజ్ , క్లాప్ డ్రైవర్స్, మేస్త్రి, పిట్టర్, మలేరియా, కంప్యూటర్స్, బిల్ కలెక్టర్స్ తదితర రంగా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వారందరూ చాలీచాలని వేతనాలతో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పనిచేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే సమ్మె చేయక తప్పలేదని చెప్పారు. జీతం పెంచి కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోపి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జమ్మలమడుగు దాసు,శేఖర్ నాగన్న శివ, ప్రొద్దుటూరు సాల్మన్, చంటి, రాఘవ, గురమ్మ, నీతు, శాంతి,బద్వేల్ శివ, శ్యామ్, నాగేంద్ర, హరి, కడప రవి, శ్రీరామ్, కిరణ్, ప్రకాష్, రమేష్, ఆనంద్, దస్త గిరమ్మ, నాగరాజు, ధరణి పాల్గొన్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు మద్దతు తెలిపారు. **మైదుకూరు :** డిమాండ్ల సాధనకు 14 రోజులుగా పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని సిటైఇయు, ఎఐటియుసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మైదుకూరు పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె నిర్వహించారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జి. చిన్న, లక్షుమయ్య, శేకర్, వెంకట సుబ్బయ్య, పుళ్ళమ్మ, విశ్వనాథం, చిన్న రాముడు, నాగయ్య, పాపారాయుడు, ఒబులమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి డబుల్ సెంచరీ

ప్రజాశక్తి - కడప

కడపలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తున్న సికె నాయుడు ట్రోఫీలో ఆంధ్ర జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 124.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 606 పరుగులు చేసింది. 2 వికెట్ల నష్టానికి 404 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 124.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 606 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులోని కె. రేవంత్ రెడ్డి 373 బంతులను ఎదుర్కొని 25 బౌండరీల సహాయంతో 220 పరుగులు (డబల్ సెంచరీ) చేశాడు. ఎం. హేమంత్ రెడ్డి 123 బంతులను ఎదుర్కొని 13 బౌండరీలు, 4 సిక్సర్ల సహాయంతో 121 పరుగులు(సెంచరీ) చేశాడు. మరో బ్యాట్‌మెన్ ఎం. కె. దత్తారెడ్డి 86 బంతులను ఎదుర్కొని 7 బౌండరీలు, 7 సిక్సర్ల సహాయంతో 102 పరుగులు (నాటౌట్) చేశాడు. గోవా చెట్టులోని మనీష్ కకోడే 2, శుభం తరి 1, రాహుల్ మెహతా 1 వికెట్ తీసుకున్నారు.



డబుల్ సెంచరీ చేసిన రేవంత్‌రెడ్డి

'ఆడుదాం ఆంధ్ర' లక్ష్యాన్ని అధిగమించాలి

ప్రజాశక్తి - కడప

క్షేత్ర స్థాయిలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జెసి గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలు నుంచి అడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ, హౌసింగ్, గడప గడపకు మన ప్రభుత్వం, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రోగ్రెస్, ఎపి మీసేవ సర్వీసెస్, ఆధార్ సీడింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తితో పాటు మానసిక నైపుణ్యాన్ని పెంచేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని వయస్సుల వారి కోసం నిర్వహిస్తున్నామని చెప్పారు. మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు కేటాయించిన సంబందిత అధికారులు బాధ్యతగా అన్ని దశలను సంపూర్తి చేయాలన్నార జగనన్నకు చెబుదాం, ఇకెవైసి పెండింగ్ విద్య, జెసి మండల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, హౌసింగ్, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసి డిఎస్ పీడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మి, సిపిఒ వెంకట్ రావు, స్టెప్ సిఇఒ సాయి గ్రేసి, డిసిఒ సుభాషిణి, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ బాలాంజనేయులు, పశు సంవ ర్ధక శాఖ జెడి డాక్టర్ శారదమ్మ, ఆయా మండలాల నుంచి ఎంపిడిఒలు, ప్రత్యేకధికారులు, డిఎల్‌డిఒ, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ

చెన్నూరు : మండలంలోని కొండపేట హై స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు ఆర్‌టిసి కండక్టర్ పి.వి.ఎస్ నారాయణ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు కోవడం వల్ల మన తల రాతలు మారిపో తాయన్నారు. గతంలో చదువుకు ఇప్పు డున్న ప్రోత్సాహం సహకారం లేదన్నారు. ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహం, సహకారం ఎక్కువగా ఉందన్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





నగరంలోని సాయిబాబా, గురుల్‌విద్యాపీఠ్, నాగార్జున మోడల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

కడప : రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య పిలుపునిచ్చారు. కడప నగరంలోని 26వ డివిజన్ మాసాపేటలో సోమవారం కాంగ్రెస్ పార్టీలోకి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు చేరాయి. వారికి కండువా వేసి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అర్టీఐ చైర్మన్ లక్షుమయ్య,జిల్లా ఉపఅధ్యక్షుడు మదు రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాబు, బిసిసెల్ అధ్యక్షుడు కుళ్లాయప్ప, హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి చంద్ర, టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు మామిల్ల నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విష్ణుప్రీతంరెడ్డి

బిఇడి కౌన్సెలింగ్ నిర్వహించాలి

కడప అర్బన్ : విద్యా సంవత్సరం 2023-24 సంబంధించి బిఇడి అర్హత పరీక్ష రాసి ఆరు నెలలు అవుతున్న ఇంత వరకు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడం లేదని, ఇదే అదునుగా భావించి ఉమ్మడి కడప జిల్లాలో బిఇడి ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు కౌన్సెలింగ్ పూర్తికాక మునుపే ఇష్టానుసారంగా మేనేజ్మెంట్ సీట్లు భర్తీ చేశారని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం వారు వైవీయూ విసి చింత సుధాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఇడి కౌన్సెలింగ్ 2023-24 విద్యా సంవత్సరం విద్యార్థులను నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌన్సిలింగ్ నిర్వహి ంచేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్ని, శివకుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

అక్రమార్జన సొమ్ము కక్కిస్తాం : టిడిపి

కడప అర్బన్ : వైసిపి ఎమ్మెల్యేలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇసుక, మట్టి, భూ అక్రమాలతో దోచుకుని, దాచుకున్న సొమ్మును, టిడిపి అధికారంలోకి రాగానే విచారణ జరిపి కక్కిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవి హెచ్చరించారు. 15వ డివిజన్, శివానందపురంలో సోమవారం టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి బాబు ష్యూరిటీ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటిలో చదువుతున్న పిల్లలందరికీ అమ్మ ఒడి అందిస్తానన్న జగన్, ఒక్కరికే అమ్మబడి అందించి మోసం చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా సమన్వయకర్త సుంకర శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

వల్లూరు : మండల కేంద్రంలోని కడప - తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురం వద్ద సోమవారం టిడిపి కార్యాలయాన్ని కమలాపురం నియోజవర్గ ఇన్‌ఛార్జి పుత్తానరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నిర్వహించబోయే ఎన్నికల్లో కమలాపురం ఎమ్మెల్యేగా 30వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందుతామని అన్నారు. ఇప్పటికే టిడిపి బలంగా పుంజుకుందన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పుత్త లక్ష్మీరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు గడికోట సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి , రామకృష్ణారెడ్డి టిడిపి నాయకులుపాల్గొన్నారు.

విజేతగా నిలిచిన కడప జట్టు

కడప : ఈనెల 3 నుంచి 8 వరకు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన ఎసిఎ సౌత్ జోన్ వండర్ -14 మెన్ వన్డే అంతర్ జిల్లాల లీగ్ క్రికెట్ టోర్నీలో విజేతగా కడప జట్టు నిలి చింది. ఈ టోర్నమెంట్లో కడప జట్టు నాలుగు మ్యాచ్‌లకు గాను 3 మ్యాచులు విజయం సాధించి 14 పాయింట్లతో మొదటి స్థానం దక్కించుకొని విజేతగా నిలిచింది. 10 పాయింట్లు దక్కించుకున్న చిత్తూరు జట్టు రన్నర్స్‌గా నిలిచింది.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి -కడప అర్బన్

విద్యుత్ కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం విద్యుత్ ఎస్ఇ భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సర్వీసు విభాగమైన విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు, కార్మికులను తక్షణం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వాచ్‌మె న్‌లందరికీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలన్నారు. మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కొత్త ఆపరేటర్స్‌కు పాత ఆపరేటర్స్‌తో సమానంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలోనూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలోను, 23,500 మంది కాంట్రాక్ట్ విద్యుత్తు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నాలుగున్నర సంవత్సరం జరిగిన ఇంతవరకు అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొదట హామీగా అమలు చేస్తానని అమలు చేయకుండా కాల యాపన చేస్తున్నారని విమర్శించారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట నిలబె ట్టుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కరించాలని ఈ నెల 19న తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .సుదర్శన్‌రెడ్డి , డిస్కం అధ్యక్షుడు శంకర్, నాయబ్ రసూల్, సుబ్రహ్మణ్యంరాజు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు, మైదుకూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సృజన్,పి సి కొండయ్య, రాజంపేట డివిజన్ నాయకులు సురేంద్ర, రాయచోటి డివిజన్ అధ్యక్షులు నాగేష్ గౌడ్ కడప డివిజన్ నాయకులు హరికేశవరెడ్డి ,కుమార్ , మీటర్ రీడర్స్ నాయకులు రమణ, సుబ్బయ్య, సూర్య, తాహిర్, రాజేష్, నాయకులు నాగసుబ్బయ్య, సురేంద్ర, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

సొసైటీ బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

బి.కోడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిరించిన సొసైటీ బ్యాంకు కార్యాలయాన్ని సోమవారం డి.సి. గోవిందరెడ్డి, ఎపిజిబి చైర్మన్ మల్లెల ఝాన్సీ ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సహకార బ్యాంకు సన్న, చిన్న కారు, మధ్య తరగతి రైతులకు రుణాలు అందిస్తూ ఎల్లవేళలా రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బి.కోడూరు మండల సొసైటీ అధ్యక్షులు ఒ. ప్రభాకర్‌రెడ్డి, మేనేజర్ నారాయణ రెడ్డి, బ్యాంకు సిబ్బంది, వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తులసిరెడ్డి నియామకం హర్షణీయం

కడప : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ తులసిరెడ్డిని రాజంపేట పార్లమెంటు కో-ఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తులసిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చీకటి చార్లెస్ మాట్లాడుతూ రాజంపేటకు నియమించినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. ఆయనను నియమించిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా సేవాదళ్ చైర్పర్సన్ షేక్ గౌసియా, జిల్లా నాయకురాలు పి నాగరాణి . ఎస్సీ సెల్ నాయకుడు ఆనంద్ పాల్గొన్నారు.

పార్టీని మోసం చేయడంలో దిట్ట

కడప : ఎమ్మెల్సీ మాజీ మంత్రి సి. రామచంద్రయ్య నమ్ముకున్న పార్టీని మోసం చేయడంలో దిట్ట అని వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కె. సురేష్ బాబు అన్నారు. సోమవారం అపూర్వ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామచంద్రయ్యకు టిడిపిలో ఎన్టీఆర్ ఎంతో విలువ ఇచ్చి రాజా సభ సభ్యుడిగా పంపారని అన్నారు. ఆ తర్వాత ప్రజారాజ్యం రావడంతో ఒక్కసారిగా జంప్ అయ్యారు అని అన్నారు. ప్రజారాజ్యం నుంచి మళ్లీ టిడిపిలోకి వెళ్లారన్నారు. తరువాత సీనియర్ నేత అనే గౌరవంతో సీఎం జగన్ పార్టీలోకి సి. రామచంద్రయ్యను ఆహ్వానిం చారన్నారు. బలిజ కులస్తులకు ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్సీ ఇచ్చి జగన్ సిఆర్‌సిని గౌరవిం చారని చెప్పారు. టిడిపిలో చేరుతూ వైసిపిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. ఎమ్మెల్సీ పదవికి రామచంద్రయ్య వెంటనే రాజీనామా చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు యానాదయ్య, ప్రసాద్ రెడ్డి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌బాబు

మహబూబ్ బాషాకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కడప అర్బన్

సహస్రాబ్ది గాయకుడు పద్మశ్రీ మహమ్మద్ రఫీ 99వ జయంతోత్సవాల సందర్భంగా నగరంలోని పెద్ద దర్గా సమీపంలో ఉన్న జిఎంఆర్ లాడ్జిలోని సమావేశపు హాలులో సంగీత్ సాగర్ అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్ర రఫీ అవార్డు గ్రహీత షేక్. మహబూబ్ బాష (రఫీ బాష) కు ఘన సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా కడప అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడారు. మహబూబ్ బాష(రఫీ బాష) మహాగాయకుడు మహమ్మద్ రఫీ స్వరాన్ని 50 ఏళ్ళ నుంచి అనుకరిస్తు పాటలు పాడుతున్నారన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సీనియర్ గాయకులు సయ్యద్ నయీమ్,అస్గర్ హుసేన్, హుమాయున్ బాషా, గాయకులు గౌసేమోద్దీన్, అరీఫ్ ఖాన్, మదార్ సాహెబ్, తాహిర్‌అలీ, బిటీని రఫిక్ ఖాన్, అజామ్ పాల్గొన్నారు.



మహబూబ్‌బాషాను సన్మానిస్తున్న ప్రముఖులు

యువత వికసించాలి

కడప అర్బన్ : దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వేదిక పై 100వ సంవ త్సరం సంబరాలు గొప్పగా ప్రదర్శి ంచాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ అన్నారు. సోమవారం బాలాజీ నగర్ లోని యూత్ హాస్టల్ లో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యం లో మై భారత్ - వికసిత భారత్ ఎ 2047 అనే అంశంపై జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతిగా సయ్యద్ సానియా, రెండవ బహుమతిగా జనగొండ అరుణ, మూడవ బహుమతిగా కె. మనోహర్ గెలుపొందారు.

10న చలో సిఎం కార్యాలయం : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారు, మడమ తిప్పారు, రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు అనేకసార్లు నిరసనలు ప్రదర్శనలు, ధర్నాలు చేసినప్పటికీ స్పందిం చకపోవడంతో ఈనెల 3న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యా లయం ముట్టడించారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 10వ తేదీ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు.

మినుము నూర్పిడి పనుల్లో రైతులు

తగ్గిన దిగుబడి - రైతుల్లో ఆందోళన


మినుముల తయారీలో నిమగ్నమైన రైతులు

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్‌లో సాగు చేసిన మినుము పంట నూర్పిడి పనులు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో కెసి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో రైతులు మినుము, జొన్న పంటలను సాగు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది మినుము సాగును అధికంగా చేపట్టారు. చాపాడు మండల పరిధిలోనే 10 వేల ఎకరాల్లో మినుము సాగు చేశారు. గత ఖరీఫ్‌లో వరి సాగు చేసి దిగుబడి, ధరలు బాగా ఉండడంతో ఈ ఏడాది సాగు చేపట్టాలని ప్రయత్నాలు చేపట్టినప్పటికీ తీవ్ర వర్షాభావ పరిస్థితులతో సాగు చేపట్టలేకపోయారు. దీంతో ఈ ఏడాది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. సాగు ఖర్చులు తక్కువైనా మినుము సాగుకు రైతులు ఆసక్తి కనపరిచారు. అయితే అధిక తెగుళ్లతో ప్రస్తుతం ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడులు వస్తున్నట్లు రైతులు పేర్కొం టున్నారు. క్వింటా రూ.8 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. జిల్లా వ్యాప్తం గా సాగైన వేల ఎకరాల్లో పంట ఈ ఏడాది దెబ్బతింది. మినుములు ఎకరాకు 7 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. పూర్తిగా తగ్గిందని రైతులు వాపోతున్నారు. తక్కువ పెట్టుబడి కావడం, వ్యవసాయంలో వస్తున్న మార్పులు, మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులు పంటల సాగును చేస్తున్నారు. పెట్టుబడి భారం ఉండి, దిగుబడి తక్కువగా వచ్చే పంటల సాగు తగ్గిస్తున్నారు. జిల్లాలో వరి తర్వాత వేరుశనగ, శనగ ప్రధాన పంటలు. కానీ, మూడేళ్లుగా ఈ పంటల సాగు ఆశాజనకంగా కనిపించడం లేదు. వాతావరణంలో మార్పులతో పంట దిగుబడులు తగ్గిపోవడం, నాణ్యత లేకపోవడం, జింక్ లోపంతో పెట్టుబడి సమస్య ఎక్కువ కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది వేరుశనగ ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే సాగకు అధిక ఖర్చులు అవుతుండడంతో ఎక్కువ పెట్టుబడి భారం కానీ మినుము పంట వైపు రైతులు దృష్టి సారించారు. దిగుబడి తగ్గడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువగానే ధరలు వస్తుండడం, ఎప్పుడూ ఒకే రకం పంటలు సాగు చేయడం వల్ల దిగుబడులు రావడం లేదని, పంట మార్పిడితో దిగుబడులు పెరుగుతాయని, రైతులు ప్రతీ సంవత్సరం పంట మార్పిడి పద్ధతిని అవలంభించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

సాగు పెరిగినా.. తగ్గిన దిగుబడి..

గతంలో జిల్లాలో సాగునీటి వనరులు సరిగా లేని సమయంలో వేరుశనగనే ప్రధాన పంటగా రైతులు సాగు చేశారు. ఇప్పుడు వరి పెరగడంతో, వేరుశనగ రెండో ప్రధాన పంటగా మారింది. అయితే, ముందస్తు వేరుశనగ సాగు చేయడంతో చలి, వాతావరణ మార్పుల కారణంగా దిగుబడులు తగ్గిపోయాయి. మండలాల రైతులు వేరుశనగ, పప్పుశనగకు బదులు మినుము సాగు విస్తీర్ణాన్ని పెంచుతున్నారు. రెండేళ్ల క్రితం మినుము సాగు 5,954 ఎకరాల్లో కాగా, గత ఏడాది ఏకంగా 17,552 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది 50 వేల ఎకరాల్లో పంట సాగు పెరి గింది. అయితే దిగుబడి మాత్రం గత ఏడాది మేరకు మాత్రమే వచ్చే పరిస్థితి.

ధర రూ.8వేల వరకు..

మినుములకు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.6 వేలు మద్దతు ధర నిర్ణయించింది. కానీ, ప్రైవేటు వ్యాపారులు దాదాపు రూ.8 వేల నుంచి రూ.9వేల వరకు ధర ఇచ్చి పంటల కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువగా ఉంది. దిగుబడి పెరిగి ఉంటే మినుములు లాభసాటి అని రైతులు భావిస్తున్నారు. ఈ ఏడాది మినుములు ఎకరాకు 3 క్వింటాళ్లలోపు మాత్రమే దిగుబడి వస్తోంది.

రేషన్ వాహనం కాలనీకి రావాలంటూ నిరసన

ప్రజాశక్తి - మైదుకూరు

రేషన్ ఇచ్చే వాహనం సుందరయ్య కాలనీకి రావాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళలు రేషన్ వాహనం తమ ఇంటి వద్దకు రావడం లేదన్నారు. సుందరయ్య కాలనీలో సుమారు 120 కుటుం బాలున్నాయన్నారు. పక్కనున్న శాంతినగర్, వెంకటసుబ్బయ్య కాలనీ ప్రాంతాలకు వెళ్లి రేషన్ వాహనం నుంచి సరుకులు తెచ్చుకుం టున్నామన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ వెంటనే సుందరయ్య కాలనీకి రేషన్ వాహనాన్ని పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షరీఫ్, మండల కమిటీ సభ్యులు సుధాకర్, రాజా, బాలరాజు, కాలనీవాసులు సునీత, లక్ష్మీదేవి, మేరీ, మారమ్మ పాల్గొన్నారు.


సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కాలనీ ప్రజలు

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు


కోలాటం వేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు విద్యార్థులకు కోలాటం, ముగ్గుల పోటీలు, కర్రసాము విన్యాసాలు నిర్వహించి విద్యార్థుల్లో పండగ వాతావరణాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుల్‌రెడ్డి, రమణారెడ్డి, బేబీ మాలిని, అంకన్న, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో..

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భవిత కేంద్రం (ప్రత్యేక విభిన్నప్రతిభావంతుల చిన్నారుల) సమక్షంలో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకురాలు సంగీత మాట్లాడుతూ గతేడాది నుండి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున భవిత కేంద్రంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు చిన్నారుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉందన్నారు. సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారుల సమక్షంలో ఇలాంటి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంద న్నారు. కార్యక్రమంలో మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణువర్ధన్, ఆదరణ స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు అమరావతి, శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ, సభ్యులు కోటా నరసింహారెడ్డి, బండి లక్ష్మీదేవి పాల్గొన్నారు.


చిన్నారుల మధ్య సంస్థ సభ్యుల సంక్రాంతి సంబరాలు

నారాయణ పాఠశాలలో..

పులివెందుల రూరల్ : స్థానిక నారాయణ పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎజిఎం చెన్నకేశవ రాజు భోగి మంటలు వెలిగించి పండుగ గురించి వివరించారు. చిన్నారులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు హరి దాసు, డూడు బసవన్న, పల్లె పడుచుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాం స్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్.సునీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వేషధారణలో విద్యార్థినులు

గోపీకృష్ణ పాఠశాలలో..

ప్రొద్దుటూరు : భారతదేశ సంస్కృతులు, సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేసేలా విద్యాబోధన సాగాలని గోపీకృష్ణ విద్యాసంస్థల అధినేత ప్రదీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గోపీకృష్ణ సెంట్రల్ స్కూల్‌లో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. కోలాటం, ముగ్గుల పోటీలు, సంక్రాంతి పొంగలి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల వేశధారణ పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ముఖద్వారంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు చూపరులను విశేషంగా ఆకట్టుకొంది. కార్యక్రమంలో పాఠశాల సలహాదారులు శశిభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని ఆరోపించాలి

- జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి నేతలపై టిడిపి నేత బిటెక్ రవి ఆరోపణలు చేసేటప్పుడు నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని, అలా కాకుండా నోటికి వచ్చినట్లు ఏది అంటే అది మాట్లాడితే బాగుండదని జడ్‌పిటిసి రవి కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిడ్డింగివారిపల్లె చెరువులో అవినీతికి పాల్పడినట్లు టిడిపి నేత బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించడం శోచనీయమన్నారు. గిడ్డింగివారిపల్లె చెరువు నిర్మాణంలో ఎంపీగాని, తనకు గానీ అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ బిటెక్ మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నట్లు చెప్పారు. గిడ్డింగివారిపల్లె రిజర్వాయర్ పనులు ఇప్పటివరకు సుమారు రూ.70 నుంచి రూ.80 కోట్ల వరకు మాత్రమే పని పూర్తయిందన్నారు. మిగతా పనికి అటవీ శాఖ నుండి క్లియరెన్స్ రాలేదన్నారు. అయితే రిజర్వాయర్‌లో రూ.100 కోట్లు అవినీతి జరిగిందని బిటెక్ రవి చెప్పడం దుర్మార్గమన్నారు. వేంపల్లెకు వచ్చిన ప్రతిసారి వైసిపి, ఎంపీ అవినాష్‌రెడ్డి, తనపై ఆరోపణలు చేయడం ఆనవాయితీగా పెట్టుకున్న ట్లుందన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి అభివృద్ధి పనుల్లో అవినీతిని ప్రోత్సాహిం చరని తెలిపారు. అవినీతి జరిగితే సహించేది ఉండదన్నారు. మండలం వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగినట్లు విచారణలో తేలితే తాను జడ్‌పిటిసికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం చేస్తానని తెలిపారు. అందుకు బిటెక్ రవి తేదీలు చెప్పాలన్నారు. టిడిపి నాయకులకు నచ్చిన ఇంజనీర్లతో విచారణ చేయించినా తనకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. విచారణలో ఓడిపోతే తన సవాల్‌ను స్వీకరించి రాజకీయ సన్యాసం చేసే దానికి సిద్ధంగా ఉంటానని బిటెక్ రవి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో కుంటుపడిన అభివృద్ధి

వేంపల్లె : ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటు పడిందని టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తాళ్ళపల్లె గ్రామంలో సోమవారం సాయంత్రం బాబుష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి టిడిపికి మద్దతివ్వాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు తవ్వడంతోపాటు వీధి లైట్లు ఒక్కటీ లేవన్నారు. జనసేన పులివెందుల ఇన్‌ఛార్జి హరీష్ మాట్లాడారు. అనంతరం తాళ్ళపల్లెలో వైసిపి నుండి మైఖేల్, రాజేష్, రమేష్, సుబ్బరాయుడు, బాటసాని గంగన్న, రాంపుల్లారెడ్డి, కంసల రెడ్డయ్య, వెంకట రమణతోపాటు 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మాజీ దేవస్థానం చైర్మన్లు జయచంద్రారెడ్డి, రమణ, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్, వేమకుమార్, పీరా సాహెబ్, రామగంగిరెడ్డి, నాగభూషణంరెడ్డి, జగన్నాథరెడ్డి, ఈశ్వరరెడ్డి, రామాం జనేయురెడ్డి, వెంకటయ్య, ఈశ్వరయ్య, గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సొసైటీ సుబ్బరాయుడు, అబ్దుల్, బాలకృష్ణారెడ్డి, డక్కా రమేష్ పాల్గొన్నారు.


టిడిపిలో చేరినవారితో రవీంద్రనాథ్‌రెడ్డి


మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని వారిపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారికి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని పలు డిమాండ్లతో 28రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధం గానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు దాసరి విజయ్, ఎ.వినయ్‌కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.


టిడిపిలో చేరినవారితో మాజీ ఎమ్మెల్యే శివనాథరెడ్డి

టిడిపిలో చేరిన బిఆర్ కొట్టాల ప్రజలు


ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మాజీ ఎమ్మెల్యే శివనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ పరిధి బిఆర్ కొట్టాల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరాయి. వీరికి శివనాథ్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో వెంకటకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, రాంబాబు నాయక్, గోపాల్ నాయక్, వెంకటరమణ యాదవ్, రాముడు నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా శివనాథరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికుల్లా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి భూపేష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు సూర్య నారాయణరెడ్డి, ఉప్పలూరి చౌదరి, ముద్రా నారాయణరెడ్డి పాల్గొన్నారు.

టిడిపి మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధిగా అబ్దుల్ ఖాదర్

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు అబ్దుల్ ఖాదర్ టిడిపి జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి ఉత్తర్వులు అందజేసినట్లు అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడు సహాయ సహకారాలతో తనకు ఈ పదవి లభించిందన్నారు. తనపై నమ్మకంతో జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధిగా నియమించిన అధ్యక్షులు లింగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తానన్నారు. ముస్లిం మైనారిటీ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.


నియామక పత్రం అందుకుంటున్న అబ్దుల్ ఖాదర్

జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువతే

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైఎస్ జగన్ పాలనలో యువత ప్రధాన బాధితులని, వారి భవిత చీకట్లో సాగుతోందని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్య దర్శి అజ్జగుట్టు రవితేజారెడ్డి తెలిపారు. స్థాని కంగా సోమవారం వారు విలేక రులతో మాట్లాడుతూ ఇంతవరకు ఒక్క డిఎస్సికి దిక్కు లేదన్నారు. పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు చాలా వచ్చాయన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి.. రాష్ట్రాన్ని కూల్చేశారని వారు విమర్శిం చారు. ఏకంగా 100కుపైగా సంక్షేమ పథకాలు రద్దయ్యాయని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలు, పన్నులు, పెట్రో ధరలు, అప్పుల వల్ల ఒక్కో కుటుం బంపై ఈఅయిదేళ్లల్లో అయిదు నుంచి రూ.6లక్షల భారం మోపారని వివరించారు.


మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌రెడ్డి

22న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేంపల్లె : మండలంలోని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంపతి దివిజా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 22న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు వేంపల్లి గురించి నా మాటల్లో.. అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. 21వ తేదీ వరకు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 91545 60963 నంబర్‌కు కాల్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

క్రైం కార్నర్

లారీ, ఆటో ఢీ : ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని ప్రొద్దుటూరు రోడ్డులో ఇండేన్ పెట్రోల్ పంపు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో మైదుకూరుకు చెందిన బండి కుంట మ్మగారి బసిరెడ్డి(58) మృతి చెందగా, ఓబన్న అనే మరో వ్యక్తి గాయపడ్డాడు. పెట్రోల్ బంక్‌లో డీజిల్ పట్టించుకుని లారీ బయటకు వస్తుండగా మైదుకూరు నుండి ప్రొద్దుటూరు వైపు వెళుతున్న ఆటో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన బసిరెడ్డిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. గాయపడిన ఓబన్నను 108లో పొద్దుటూరు ఆస్పత్రికి తరలించారు. మైదుకూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన బసిరెడ్డి

లింగాలలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - లింగాల : మండల కేంద్రమైన లింగాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలం బుక్కసముద్రం గ్రామానికి చెందిన మదన్ అనే వ్యక్తి సోమవారం వ్యక్తిగత పనిమీద పులివెందులకు వచ్చి, తిరుగు ప్రయాణంలో లింగాల పోలీస్‌స్టేషన్ సమీపంలో రాత్రి 7 గంటల సమయంలో బస్సును ఓవర్టేక్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న అరటికాయల లారీని ఢీ కొన్నాడు. తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. 108వాహనంలో పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు.


ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపిపి, ఎంపిడిఒ

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎంపిడిఒ దివిజా, ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్డులను సోమవారం వేంపల్లెలోని గరుగువీధిలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్డులను ఎంపిడిఒ, ఎంపిపి, ఎంపిటిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్రస్తుతం రూ.25 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టిందని తెలిపారు. మండలం వ్యాప్తంగా 15,065 వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులున్నట్లు చెప్పారు. ఇందులో ఇప్పటి వరకు మొదటి విడతలో 11,977 వచ్చినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డులు పొందిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో సచివాలయం-3 కార్యదర్శి ప్రసాద్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, రహంతుల్లా ఖాన్, పద్మా రాజ్‌కుమార్, హబిబుల్లా, మణిగోపాల్‌రెడ్డి, బాబా షరీఫ్, వాలింటీర్లు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు వెదురూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు గ్రామంలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులతో పాటు రిమ్స్ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. షుగర్, బిపి వంటి అన్ని రకాల రోగాలకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రీ సర్వే భూసమస్యలపై నేడు గ్రామసభ

ప్రజాశక్తి - చాపాడు

మండల కేంద్రమైన చాపాడులో మంగళవారం భూములకు సంబంధించిన రీసర్వేలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు గ్రామ సభను ఏర్పాటు చేస్తున్నట్లు రీసర్వే డిటి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. చాపాడు రెవెన్యూ పొలంలో ఇప్పటికే భూముల రీ సర్వే పూర్తయిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సచివాలయం వద్ద నిర్వహించే గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

అక్రమ ముందస్తు నోటీసులివ్వడం దారుణం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చలో ముఖ్య మంత్రి కార్యాలయం వెళ్లకుండా అక్రమ ముందస్తు నోటీసులివ్వడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు గుర్రం డేవిడ్‌రాజ్ ఖండిం చారు. అక్రమ ముందస్తు నోటీ సులతో ఉద్య మాలను ఆపలేరని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి పక్షంలో పాదయాత్ర సంద ర్భంగా ప్రతి ఏటా డిఎస్సి విడుదల చేస్తా మని హామీ ఇచ్చార న్నారు. గడిచిన నాలుగు సం వత్సరాల ఏడు నెలల్లో ఒక్క డిఎస్సి కూడా విడుదల చేయాలన్నారు. రానున్నది ఎన్నికల కాల మని నిరుద్యోగులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తక్షణమే 25,000 పోస్టుల్లో మెగా డిఎస్సి విడదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.


నోటీసు అందుకుంటున్న డేవిడ్ రాజు


కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలతో తులసిరెడ్డి

మహిళల సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా సోమవారం ఆయనను కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ ఆధ్వర్యంలో కడప నగరానికి చెందిన రమాదేవి, రుక్మిణి, లక్ష్మి, సుకన్య, దివ్య, నాగరత్నం, దేవిక, శాంతి, సుగుణతోపాటు పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి తులసిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళాలు కాంగ్రెస్ వైపు ఉన్నట్లు చెప్పారు. మహిళలు రాజకీయంగా, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం అమ్మ హస్తం, బంగారు పథకాలను రద్దు చేసిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సరఫరా చేస్తామన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చీకటి చార్లెస్, గౌసియా, అమర్, ఉత్తన్న, ఆరుశేర్ల సుబ్బరాయుడు, వినయ్, ఆనంద్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రాంతీయ కార్యదర్శిగా ఎఫ్ఆర్ఒ

ముద్దనూరు : ముద్దనూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్‌కుమార్ యాదవ్ రీజినల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. విజయవాడ మినర్వ గ్రాండ్ హోటల్‌లో ఏపి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ ఎలక్షన్ ఆఫీసర్లు, డిఎఫ్ఒలు సుబ్బారెడ్డి, రవిశంకర్ శర్మ విజయ వాడ వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఆయన గతంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ అసోషియేషన్‌లో జనరల్ సెక్రటరీగా పని చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.